## నేడు భారీ ర్యాలీతో మంత్రి నామినేషన్

వనపర్తి, నవంబర్ 8: నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి నిరంజన్‌రెడ్డి ఎన్నికల నామినేషన్ దాఖలు చేసేందుకు పెద్దఎత్తున్న భారీ ర్యాలీతో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు బీఆర్ఎస్ వర్గాలు సన్నాహక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్ బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. మొదటగా మంత్రి నిరంజన్‌రెడ్డి పట్టణంలోని చింతల హనుమాన్ ఆలయంలో పూజలు చేసి, ఎద్దుల బండ్లపై ర్యాలీగా ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకోనున్నట్లు తెలిపారు. అందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళలు, పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

## బెల్టు దుకాణంపై దాడి

తిమ్మాజిపేట, నవంబర్ 8: మండలంలోని ఆవంచలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న బెల్టు దుకాణంపై దాడిచేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. 6.5లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

- రూ.1,60,500సీజ్



వాహనాల తనిఖీలో లభ్యమైన నగదును సీజ్ చేసిన పోలీసులు

పెద్దమందడి, నవంబర్ 8: మండలంలోని మోజర్ల చెక్‌ఫోస్ట్ వద్ద బుధవారం వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టినల్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. పుల్లయ్య అనే వ్యక్తి హైదరాబాద్ నుంచి వనపర్తికి కారులో వెళ్తున్నాడు. దీంతో కారును తనిఖీ చేయడంతో రూ.లక్షా10వేలు లభ్యమయ్యాయని, అదేవిధంగా ఎం.రాజు కామారెడ్డి నుంచి వనపర్తికి వెళ్తున్న కారులో రూ.50,500 లభ్యమైనట్లు పేర్కొన్నారు. అట్టి నగదుకు ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్సై చెప్పారు. మొత్తం రూ.1,60,500ను సీజ్ చేసిన్లు చెప్పారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించి ఎవరైనా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. రూ.50వేల కన్నా ఎక్కువ డబ్బు ఉంటే వాటికి ఆధారాలు చూపించాలని, లేనియెడల డబ్బును సీజ్ చేయనున్నట్లు ఎస్సై హెచ్చరించారు. కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొనుగోళ్లకు సన్నాహాలు

- ధాన్యం సేకరణకు రంగం సిద్ధం
- వనపర్తి జిల్లాలో 244 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదన
- ఏ-గ్రేడ్‌కు క్వింటా ధర రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183
- కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతుల కల్పన

వనపర్తి, నవంబర్ 8 : రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు ప్రభుత్వం ఆయా గ్రామాల పరిధిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నది. ప్రతి ఏటా వానకాలం, యాసంగి వరి పంటల సాగు అంచనా ప్రకారం ఏఏ ప్రాంతాల్లో వరి సాగు ఎంత సాగు చేసారో ఇప్పటికే వ్యవసాయశాఖ ద్వారా సేకరించిన సమాచారం మేరకు అధికారులు దిగుబడి అంచనా వేశారు. దాని ప్రకారం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు పౌరసరఫరాల శాఖ పీఏసీసీఎస్, మెప్మా, డీఆర్డీఏ ఐకేపీ శాఖల ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించి కేంద్రాల ఏర్పాటు వసతుల కల్పనపై అవగాహనకు వచ్చారు.

***జిల్లాలో 244 వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు***

జిల్లా వ్యాప్తంగా వానకాలం సీజన్‌లో 1.85లక్షల ఎకరాల్లో వరి సాగు అయ్యింది. దీని ద్వారా 5.16లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారుల అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కోతలు ప్రారంభమ య్యాయి. వీటి ద్వారా 4.70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పంట కొనుగోళ్ల కోసం జిల్లాలో 244కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వాటిలో పీఏసీసీఎస్ ద్వారా 146, ఐకేపీ ద్వారా 94, మెప్మా ద్వారా 4 కేంద్రాలను ఏర్పాటు చేయ నున్నారు. రైతుల డిమాండ్ బట్టి మరిన్ని కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను అధికారులు రూపొందించినట్లు సమా చారం. కొనుగోలు కేంద్రాల వద్ద ఓటీపీ విధానం అమలు చేయనున్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి సంచుల్లో నింపి తూకం వేస్తారు.



వనపర్తిలో కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలిస్తున్న రైతులు (ఫైల్)

తూకం పూర్తయిన తర్వాత రైతు సెల్‌ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఈ పాస్ మిషన్‌లో ఓటీపీ వివరాలు నమోదు చేసి చేస్తే అన్నదాత పూర్తి వివరాలు వస్తాయి. అప్పుడు అతనికి సంబంధించిన ధా న్యం బస్తాల సంఖ్యను వాటిలో నమోదు చేసి ఒకే బటన్ నొక్కగానే ఆ వివ రాలు పౌరసరఫరాల అధికారులకు వెళ్లిపోతాయి. ఈ విధానంతో దళా రులతో పాటు బోగస్ రైతులను ఆరికట్టవచ్చు. రైతులు కొనుగోలు కేంద్రా లకు ధాన్యం తీసుకొచ్చే సమయంలో ఫోన్ నెంబర్‌తో ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్‌లు అనుసంధానం చేసుకోవాలని సూచిస్తున్నారు.

***వసతుల కల్పన***

రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన సమయంలో ఆరబెట్టుకోవడానికి, అకాల వర్షం వస్తే మూసి పెట్టడానికి 2వేల టార్ఫాలిన్లు సిద్ధంగా ఉంచారు. తెచ్చిన ధాన్యాన్ని గోనె సంచులలో నింపడానికి దాదాపు కోటి పైగా గోనె సంచులను ఆయా శాఖలకు అందజేశారు. అలాగే తేమ కొలిచే యంత్రాలు 244, కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని తూర్పార బట్టేందుకు 20 మిషన్లు అందుబాటులో ఉంచారు.

***మద్దత ధర..***

కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు గ్రేడింగ్ పై అవగా హన కల్పిస్తారు. తెచ్చిన ధాన్యంలో తాలు లేకుండా తూర్పార పట్టేందుకు మిషన్లు ఏర్పాటు చేశారు. తేమ 17శాతం మించకుండా జాగ్రత్త పడాలి, అప్పుడే రైతుకు మద్దతు ధర ఏ గ్రేడ్‌కు క్వింటాకు. రూ. 2,203, సాధారణ రకానికి రూ.2,183 చొప్పున అందిస్తున్నారు.

### కోతల మేరకే..
## కేంద్రాల ఏర్పాటు

వానకాలంలో సాగు చేసిన వరిసాగు కోతలు మన ప్రాంతంలో పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదు. కొన్ని రోజులుగా వాతావరణంలో అల్పపీడన ప్రభావంతో కోతలను రైతులు ప్రారంభించలేదు. ఏ ప్రాంతాల్లో డిమాండ్‌ను బట్టి వెంటనే ఆయా ప్రాంతాల్లో కేంద్రాల ఏర్పాటు చేస్తాం. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలి. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు. కేంద్రాల్లో రైతులకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తాం.

**- కొండల్‌రావు,**
**పౌరసరఫరాల అధికారి , వనపర్తి జిల్లా**



# మేలైన రకాలను ఎంచుకోవాలి

- కేవీకే శాస్త్రవేత్త ఆదిశంకర

బిజినపల్లి, నవంబర్ 8: రైతులు బీర పంట వేసేముందు మేలైన రకాలను ఎంచుకొని విత్తుకోవాలని శాస్త్రవేత్త ఆదిశంకర అన్నారు. బుధవారం మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో ఖానాపూర్ రైతులకు బీర పంట సమగ్ర సాగు యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందులో భాగంగా రైతులకు మేలైన బీర రకాల ఎంపిక, పందిరి నిర్మాణం, డ్రిప్, మల్చింగ్ విధానంలో బీరసాగు, డ్రిప్ ద్వారా ఎరువులను అందించుట, సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులను వివరించారు. అనంతరం బీర పంటలో చీడ పీడలను గుర్తించేందుకు క్షేత్ర సందర్శనను నిర్వహించారు. రైతులు ప్రస్తుతం కూరగాయ, మిర్చి పంటల్లో ఎదురైన సమస్యలు, సందేహాలను నివృత్తి చేశారు. ఉపాధి హామీ ద్వారా పందిరి సాగుపై సబ్సిడిని వినియోగించుకోవాలని సూచించారు. పురుగుమందుల పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో రాజశేఖర్, శైల, రైతులు ఉన్నారు.



బీరపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు



రైతులకు మందుల పిచికారీపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త శైలజ

## పిచికారీలో జాగ్రత్తలు తీసుకోవాలి

బిజినేపల్లి, నవంబర్ 8: క్రిమి సంహారక మందుల పిచికారీ సమయంలో జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి సమస్యలు దరిచేరవని శాస్త్రవేత్త శైలజ అన్నారు. బుధవారం మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు క్రిమిసంహారక మందుల పిచికారీ చేసేటప్పుడు చేపట్టాల్సిన జాగ్రత్తల గురించి శిక్షణ ఇచ్చారు. రసాయనాల పిచికారీ సమయంలో రక్షణ వస్త్రాలు ప్రధానంగా మాస్క్, తలకు షీల్డ్, టోపి, చెతికి గ్లౌవ్స్, బూట్లు దరించడంతో రసాయనాల వల్ల కలిగే శ్వాసకోశ సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలను చాలావరకు అరికట్టవచ్చున్నారు. రసాయనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పుక వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794